సాక్షి
నిర్మల్
శుక్రవారం । 27 । సెప్టెంబర్ । 2024



ఈసారైనా కష్టాలు తప్పేనా?
బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ ఉత్స వాల్లో దసరా నవరాత్రులు ప్రధానమైనవి. ఏటా మొక్కుబడి ఏర్పాట్లతో భక్తులకు ఇబ్బంది పడుతున్నారు.
8లో ▶

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం
నిర్మల్‌చైన్‌గేట్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గ్లోబల్ సూపర్ స్పెషాలిటీ హైద రాబాద్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం శుక్ర వారం ఏర్పాటు చేసినట్లు పెన్షనర్ల సంఘం జిల్లా అధ్య క్షుడు ఎంసీ.లింగన్న తెలిపారు.
నేడు వృద్ధులకు అవగాహన సదస్సు
వయోవృద్ధుల సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా స్థానిక పెన్షనర్ సంఘ భవనంలో సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో శుక్రవారం వృద్ధుల సంక్షేమ చట్టంపై అవగా హనసదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంసీ.లింగన్న తెలిపారు. సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

గరిష్టం/కనిష్టం
31.4 /24.4
వాతావరణం
ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉంటుంది. గాలిలో తేమ కారణంగా ఉక్కపోతగా ఉంటుం ది. అల్పపీడనం ప్రభావంతో అక్కడక్కడా జల్లు లు కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

వృద్ధుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి
- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్


పండ్లు పంపిణీ చేస్తున్న ఫైజాన్ అహ్మద్

నిర్మల్‌చైన్‌గేట్: అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా అదనపు కలెక్టర్ ఫైజా న్ అహ్మద్ జిల్లా కేంద్రంలోని డవ్ వృద్ధాశ్రమా న్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భం గా పండ్లు పంపిణీ చేసి వారి యోగక్షేమాలు, ఆశ్రమంలో సౌకర్యాల గురించి అడిగి తెలుసు కున్నారు. వృద్ధుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించా లని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీ సుకురావాలని సూచించారు. ఆయన వెంట సీ నియర్ అసిస్టెంట్ అజస్ అహ్మద్, సూపర్‌వైజ ర్ విజయగౌరి, జూనియర్ అసిస్టెంట్ మూర్తి, ఎఫ్ఆర్‌వో మధుసూదన్, డవ్ సూపరింటెం డెంట్ రాము, సిబ్బంది ఉన్నారు.

మెరుగైన సేవలు అందించాలి
- డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజేందర్

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలోని మహిళా ఆరోగ్య స హాయకులు గర్భిణులకు మెరుగైన సేవలు అం దించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్ అ న్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాల యంలో జిల్లాలోని మహిళా ఆరోగ్య సహాయ కులకు అమ్మకోసం కార్యక్రమంపై హైదరాబా ద్‌కు చెందిన కన్సల్టెంట్స్ డాక్టర్ సంతోషిణి, డా క్టర్ అఖిల గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సం దర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్ మా ట్లాడుతూ అమ్మకు అందించే సేవలను నాణ్య తతో అందించాలన్న ఉద్దేశంతో మహిళా ఆరో గ్య సహాయకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుం దని తెలిపారు. గర్భిణులకు ఎదురయ్యే ఆరో గ్య సమస్యలు నివారించడం, మాతా మరణా లు తగ్గించడానికి అవసరమైన జ్ఞానం అందిం చడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఓటీటీ డాక్టర్ శ్యాంకుమార్, అరుణ్, మెటర్నల్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య, డీపీహెచ్ఎన్‌వో సాయమ్మ, జిల్లాలోని మహిళా ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

జోనల్‌స్థాయి పోటీలకు ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు


నిర్మల్ రూరల్: జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన డివిజన్‌స్థాయి ఆటల పోటీల్లో జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ గిరిజన ఆశ్రమ పాఠ శాలకు చెందిన 13 మంది విద్యార్థులు జోనల్ స్థాయికి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయు డు తుకారాం తెలిపారు. అండర్–17 కబడ్డీలో గౌతమి, హేత్మా, సోనీ, నందిని, ఖోఖోలో చెం చు లక్ష్మి, రూపిక, టెన్నికాయిట్‌లో సంధ్య, శోభ, అండర్ –14 కబడ్డీలో రమ్య, గాయత్రి, అంజలి, క్యారమ్స్‌లో గౌరి డివిజన్ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటారు. ఉట్నూరులో జరిగే జోనల్‌స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను హెచ్ఎంతోపాటు, పీడీ రాంజీ, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ రహదారి పరిశీలన


జాతీయ రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

ముధోల్ : బాసర–భైంసా జాతీయ రహదారి ని రెవెన్యూ, పోలీసు, జాతీయ రహదారుల శా ఖ అధికారులు గురువారం పరిశీలించారు. భైంసా పాత చెక్‌పోస్టు నుంచి ముధోల్, బాస ర వరకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న స్పాట్‌లను గుర్తించారు. ఆయా ప్రదేశాల్లో ప్ర మాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రమాదాలు జరిగేచోట్ల హెచ్చరిక లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భైంసా ఆర్డీ వో కోమల్‌రెడ్డి, ముధోల్ సీఐ మల్లేశ్, జాతీయ రహదారుల డీఈఈ సుభాష్ పాల్గొన్నారు.

దారి తప్పుతున్న గురువులు



- ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ ప్రైవేటు దందాలు
- విద్యాబోధన గాలికొదిలేసి.. అదనపు ఆదాయంపై దృష్టి
- 'యూబిట్' దందాలో ఇప్పటికే ఐదుగురు అరెస్ట్
- రియల్టర్లు, ఇన్సూరెన్స్ ఏజెంట్లు, వడ్డీ వ్యాపారాల్లోనూ ఉపాధ్యాయులే!

నిర్మల్: సమాజంలో గురువుకు ఉన్నత స్థానం ఉం ది. పిల్లలకు జన్మనిచ్చేది తల్లిదండ్రులే అయినా.. వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దేది గురువులే. సమాజా న్ని సన్మార్గంలో నడిపించాలంటే.. వారు చెప్పే పా ఠాలతోపాటు.. వారి గైడెన్స్ విద్యార్థుల మనసులో నాటుకుపోతాయి. ఇక చాలా మంది విద్యార్థులు గురువులనే అనుకరిస్తారు. అందుకే సమాజంలో గురువులు గౌరవించబడుతున్నారు. అయితే జిల్లా లో మాత్రం కొంతమంది గురువుల తీరు.. ఉపా ధ్యాయ వ్యవస్థకే మాయని మచ్చగా మారుతోంది. పాఠశాల విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోంది. జిల్లా ఉపాధ్యాయులపై పర్యవేక్షణ లోపం కొట్టొ చ్చినట్లు కనిపిస్తోంది. నెలనెలా ప్రజాధనాన్ని ప్రభు త్వం ద్వారా లక్షల రూపాయలుగా జీతం రూపాం లో తీసుకుంటూ.. తమకు అన్నం పెట్టే వృత్తికే అ న్యాయం చేస్తున్నారు. తీసుకుంటున్న వేతనంలో స గం కూడా శ్రమించడం లేదు. అసలు వృత్తి అయిన విద్యాబోధన పార్ట్ టైంగా భావిస్తున్నారు. సొంత వ్యాపారాలు, వ్యాపకాలు, అదనపు ఆదాయం ఇచ్చే దందాలపై దృష్టి పెడతున్నారు. దీంతో జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంలో, ఇన్సూరెన్స్ రంగంలో, వడ్డీ వ్యాపారాల్లో ఎక్కువగా ఉపాధ్యాయులపేర్లే వినిపిస్తున్నాయి. తాజాగా యూబిట్ కాయిన్ దం దాలో జిల్లా టీచర్లే కీలకంగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ దందాలో ఇప్పటి వరకు అరెస్ట్ అయిన ఎనిమిది మందిలో ఐదుగురు ఉపాధ్యా యులే ఉండడం జిల్లాలో ఉపాధ్యాయుల పనితీరుకు అద్దం పడుతోంది. కళ్లెదుట ఉన్న విద్యా ర్థులకు క్లాసులు చెప్పకుండా.. ఫోన్లలో 'కాయిన్స్ 'కోసం కక్కుర్తిపడ్డట్లు తేలుతోంది. టీచర్లు, ఉద్యో గులతోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారిపైనే ఆరోప ణలు వస్తున్నాయి. సదరు అధికారి తీరును తమకు అనుకూలంగా మలుచుకున్న కొంతమంది సం ఘాల నేతలు ఆడిందే ఆట.. పాడిందే పాట.. అన్న ట్లుగా నడుస్తోందన్న విమర్శలూ ఉన్నాయి.

క్లాసులు వదిలి.. కాసుల కోసం..
వేళకు బడికి రాకుండా.. విద్యార్థులకు క్లాసులు చెప్పకుండా.. తరగతిగదిలో కూర్చునే సెల్‌ఫోన్‌ల లో తమ సొంత దందాలను నడుపుతున్నారు. గతంలో ఫైనాన్స్, రియల్‌ఎస్టేట్ ఇతర వ్యాపారాలు చేసేవారు. ఇప్పుడు ఆన్‌లైన్, చైన్‌దందాలు ఏవొచ్చినా అందులో ఉపాధ్యాయులే ముందుంటు న్నారు. యూబిట్ కాయిన్ చైన్‌లింక్ జిల్లాలో విస్త రించడానికి ప్రధాన కారణం ప్రభుత్వ ఉపాధ్యా యులే. జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న కడెం, దస్తురాబాద్, ఖానాపూర్, తానూరు, కుభీర్, లక్ష్మణచాంద మండలాల్లో చాలా మంది ఉపాధ్యా యులు స్కూళ్లకు కూడా సరిగా వెళ్లకుండా దందాల పైనే దృష్టి పెడుతున్నారని తెలుస్తోంది. కుభీర్ మం డలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ దంపతులు బడికి లేట్‌గా వెళ్లడం, సమయం కాకముందే ఇం టికి వెళ్లిపోతున్నారని స్థానికులు తెలిపారు. కడెం మండలంలో చాలామంది అసలు బడిలో ఉన్నా.. లేనట్లుగానే పనిచేసినట్లు స్పష్టమైంది.

నమ్మకాన్ని 'క్యాష్' చేసుకుంటూ..
సర్కారు బడిసార్లు.. అంటేనే ఓ గౌరవం, నమ్మక. గ్రామీణ ప్రాంతాల్లోనైతే తమ పిల్లలకు విద్యాబుద్ధు లు అందించే ఉపాధ్యాయులను దేవుళ్లుగా భావిస్తారు. ఇప్పటికీ అలాంటి గురుదేవుళ్లు కూడా ఉన్నారు. కానీ.. ఈ వ్యవస్థలో చాలామంది దారిత ప్పుతున్నారు. ప్రజల్లో తమపై ఉన్న నమ్మకాన్ని అమ్మేసుకుంటున్నారు. 'నీకేందుకు.. నేనే ఈ బిజినె స్‌లో ఉన్నా కదా.. నువ్వు ఫస్ట్ డబ్బులు పెట్టు.. ఏం కాదు..' అంటూ చైన్‌లింక్ దందాల్లోకి లాగుతు న్నారు. వీరిపై ఉన్న నమ్మకంతో చాలామంది గుడ్డి గా పెట్టుబడులు పెట్టేస్తున్నారు. యూబిట్ కేసు లోనూ అదే జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయులే పెట్టుబడులు పెట్టారు కదా.. అన్న విశ్వాసంతో చాలామంది రూ.లక్షల్లో పెట్టి ఇప్పుడు కన్నీరుమ న్నీరవుతున్నారు.

▶ ఉన్నతాధికారిపైనా..
జిల్లాలో యూబిట్ దందాను ఉపాధ్యాయు లు కొనసాగించడంలో శాఖాధికారుల పాత్ర పైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్నినెలలుగా క్లాసులే చెప్పకుండా చాలా మంది టీచర్లు కాయిన్స్ మీటింగ్‌లు పెట్టు కుంటున్న విషయం తెలిసీ ఏంచేశారన్న ప్రశ్న లు వస్తున్నాయి. ఎక్కడా లేనివిధంగా జిల్లా లో టీచర్లకు 'లైవ్‌లొకేషన్' అటెండెన్స్ ఉన్నా సదరు ఉపాధ్యాయులు బడి బయట ఎలా దందా కోసం పనిచేశారనేది తేల్చాల్సి ఉంది. విదేశాలకు వెళ్లిన వారికి ఎలా అనుమతులు ఇచ్చారు.. ఏ రకంగా వారికి సహకరించారనే దానిపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నా యి. ఇందులో ఉపాధ్యాయులే కాకుండా శాఖ ఉద్యోగులు, ఉన్నతాధికారి కూడా పెట్టు బడులు పెట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ దందాలో ఇంతమంది ఉపాధ్యాయులు ఉండటం విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపమా..! లేక సహకారమా..! అనేది తేల్చాల్సి ఉంది.

▶ విదేశాలకు వెళ్లొచ్చి..
యూబిట్ కేసులో పోలీసులు చేస్తున్న విచారణలో విస్తుపోయే విషయాలు తెలుస్తున్నాయి. యూబిట్ కాయిన్‌లో కేవలం వచ్చే అధిక లాభాలకు ఆశపడ్డారే తప్ప.. దాని గురించి సం పూర్ణ అవగాహన లేకుండా, అసలు దాని గురించి పూర్తిగా ఆరా తీయకుండానే రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టేసినట్లు స్పష్టమవుతోంది. స్టార్లుగా మారిన సార్లలో కొందరు విదేశా లకు వెళ్లారు. అక్కడ ఈ కేసులో కింగ్‌పిన్‌గా నిర్ధారించిన బ్రిజ్ మోహన్‌సింగ్‌తో సమావేశంలో పాల్గొన్నారు. విదేశాలకు వెళ్ల డానికి సదరు ఉపాధ్యాయులు విద్యాశాఖ నుంచి సరైన అను మతులు తీసుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి.

▶ సంఘాల నేతల పెత్తనం..
జిల్లా విద్యాశాఖలో ఎప్పుడూ లేనివిధంగా ఈమధ్య పరిస్థితులు దారుణంగా తయారయ్యాయన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారినే కొంతమంది ఉపాధ్యాయులు సంఘాల పేరుచెప్పి ఆటాడిస్తున్న తీరుపై విద్యాశాఖలో చర్చ నీయాంశంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నతాధికారితో ఇష్టారీతిన డిప్యూటేషన్లు వేయించుకుంటున్నారు. తమకు నచ్చిన చోటుకు పోస్టింగ్ తీసు కోవడం, తమ వారికి ఇప్పించుకోవడం చేస్తున్నారు. కొంతమంది సంఘాల పేర్లు చెప్పి అసలు బడి ముఖమే చూడటం లేదు. కొంతమంది బడి వేళలను లెక్కలోకి తీసుకోవడం లేదు. అలాంటి వారిపైనా చర్యలు తీసుకోక పోవడం ఆరోపణలకు తావిస్తోంది. జిల్లా కార్యాలయంలోనే కొంతమంది ఉపాధ్యాయులు సంఘాలను అడ్డుపెట్టుకుని ఇష్టారీతిన మాట్లాడుతున్న తీరుపైనా చర్చ సాగుతోంది.

ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్
నిర్మల్ రూరల్: జిల్లాలో సంచలనం సృష్టిం చిన బిట్ కాయిన్ మార్కెటింగ్ కేసులో అరెస్ట్ అయిన ఇద్దరు ఉపాధ్యాయులను డీఈవో రవీందర్‌రెడ్డి గురువారం సస్పెండ్ చేశారు. కడెం మండలం కన్నాపూర్ మండల పరిషత్ పాఠశాల ఎస్జీటీ దాసరి రమేశ్, కుభీర్ మండ లం రౌజీనాయక్‌తండాలోని మండల పరిషత్ పాఠశాల ఎస్జీటీ వెంకటేశ్‌గౌడ్‌ను పోలీసు రిమాండ్ నివేదిక ఆధారంగా సస్పెండ్ చేసి నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బిట్ కాయిన్ జోలికి వెళ్లొద్దని డీఈవో హెచ్చరించారు.

కొనసాగుతున్న విచారణ
నిర్మల్: యూబిట్ కేసులో పోలీసులు దర్యా ప్తును వేగంగా సాగిస్తున్నారు. గతనెల 31న అరెస్టు చేసిన ఐదుగురిని గురువారం కస్టడీకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఈనెల 24న అరెస్టు చేసిన ముగ్గురిని కూడా కస్టడీ కోరే అవకాశం ఉంది.

'కోటా'లో కోత!
- చేప పిల్లల పంపిణీ లక్ష్యాన్ని తగ్గించిన ప్రభుత్వం
- గతేడాది 4.15 కోట్లు.. ఈ సంవత్సరం 2.37 కోట్లే..

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలోని చెరువులు, వాగులు, కుంటల్లో ప్రభుత్వం విడుదల చేసే ఉచిత చేప పిల్లల పంపిణీకి ఎదురుచూస్తున్న మత్స్యకారు లకు నిరాశే మిగిలింది. గతేడాది 4.15 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేసిన సర్కారు.. ఈ ఏడాది 2.37 కోట్లు మాత్రమే విడుదల చేయాలని నిర్ణ యించింది. అది కూడా ప్రభుత్వం గుర్తించిన పెద్ద చెరువుల్లో మాత్రమే వదలాలని మత్స్య శాఖ కమిషనర్ నుంచి జిల్లా అధికారులకు ఆదే శాలు వచ్చాయి. ఆయా చెరువుల పరిధిలోని మత్స్య సంఘాలకు ఈనెలాఖరు నాటికి చేప పిల్లలు పంపిణీ చేసేలా కసరత్తు చేస్తున్నారు.

కొన్ని రకాల పిల్లలే..
ఈ సంవత్సరం చేప పిల్లల పంపిణీ లక్ష్యాన్ని సగానికి తగ్గించిన ప్రభుత్వం, కొన్ని రకాల పిల్ల లను మాత్రమే చెరువుల్లో వదిలే అవకాశాలు ఉన్నాయి. కొన్ని సంఘాలు సొంతంగా కొను గోలు చేసినా.. వారు సైతం ఆర్థిక భారం భరిం చ లేక ఒకటి, రెండు రకాల పిల్లలను మాత్రమే తీసుకొచ్చారు. బొచ్చె, రవు రకాల పిల్లలను చెరువుల్లో పోసుకున్నారు.

మూడు ఏజెన్సీలు ఖరారు..
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువులు, పెద్ద జలాశయాల్లో కావాల్సినన్ని చేప పిల్లలను పోయడంతో మత్స్య సంపద గణనీయంగా పెరిగింది. పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరింది. ఈ ఏడాది వర్షాకాలం ఆరం భంలో వానలు సరిగా కురవకపోవడంతో చాలా వరకు జలాశయాలు వెలవెలబోయాయి. ఈనెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీరు చేరింది. దీంతో మత్స్యకారులు చేపపిల్లల కోసం ఎదురుచూస్తున్నారు. గతేడాది జిల్లాలో చేప పిల్లల పంపిణీకి ఐదు ఏజెన్సీలు టెండర్లను దక్కించుకున్నాయి. ఈ ఏడాది మూడు ఏజె న్సీలు ముందుకు రావడం, వాటి టెక్నికల్, ఫైనాన్షియల్ బిడ్లను ఓపెన్ చేసి అధికారులు ఖరారు చేశారు. చిన్న చేపపిల్లకు 65 పైసలు, 80 నుంచి వంద ఎంఎం సైజు చేపపిల్లకు రూ.1.74 చొప్పున ధరను నిర్ణయించారు.

ఆగస్టు వరకే అనుకూలం..
చేప పిల్లల పంపిణీ కోసం ఏప్రిల్‌లో టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యేది. ఆగస్టు వరకు చేప పిల్లల పంపిణీ చేసేవారు. ఈసారి సెప్టెంబర్ 25 దాటినా టెండర్ల ప్రక్రియే కొనసాగుతోంది. చెరువుల్లో 35 నుంచి 40 ఎంఎం, 80 నుంచి 100 ఎంఎం పొడవున్న చేపపిల్లలను వదు లుతారు. అవి కిలో సైజు పెరగాలంటే కనీసం 6 నుంచి 8 నెలల సమయం పడుతోంది. ఆగస్టు లో వదిలితేనే జనవరి నుంచి ఫిబ్రవరి వరకు చేపలను పట్టి విక్రయించుకునే అవకాశం ఉం టుంది. ఆలస్యంగా వదిలితే ఎదుగుదలపై ప్రభావం పడనుంది. అక్టోబర్‌లో వదిలితే అవి కిలో సైజు పెరగాలంటే మార్చి దాటుతుంది. ఇంకా పెరగాలంటే వేసవి వచ్చేస్తుంది. ఉష్ణోగ్ర తల కారణంగా చేపలు చనిపోతాయని మత్స్య కారులు పేర్కొంటున్నారు.

జిల్లాలోని నీటి వనరులు	529
మత్స్యకార సంఘాలు	214
సభ్యులు	10,153

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిదాయకం


నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్


నివాళులర్పిస్తున్న ఎస్పీ జానకీషర్మిల

- అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

నిర్మల్‌చైన్‌గేట్: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మ రువలేనిదని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ అన్నా రు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతిని గురువారం అధికారికంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనం తరం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నాటి దొర లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్య యనాన్ని లిఖించిందన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలన్నారు. ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీర నారి ఐలమ్మ
నిర్మల్‌టౌన్: తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ అని ఎస్పీ జానకీషర్మిల అన్నారు. జిల్లా కేంద్రంలో ని ప్రధాన పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ జయం తిని గురువారం నిర్వహించారు. ఎస్పీ ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐలమ్మ పోరాటం నేటితరానికి స్ఫూర్తిదాయకమ న్నారు. కార్యక్రమంలో సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శం


నివాళులర్పిస్తున్న శ్రీహరి రావు, ఈశ్వర్ తదితరులు

చాకలి ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి ఆదర్శ మని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సా యుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం, నేటి తరానికి స్ఫూర్తి అ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కోఠి విశ్వవి ద్యా లయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టి, ఐలమ్మ మనుమరాలు శ్వేతని మహిళ కమిషన్ సభ్యు రాలిగా నియ మించటం సం తోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్.రాజు, కౌన్సిల్ సభ్యులు, బీసీ సంఘ సభ్యులు ఉన్నారు.

కన్నాపూర్ పాఠశాల వద్ద తల్లిదండ్రుల నిరసన


పోషకులతో మాట్లాడుతున్న కాంప్లెక్స్ హెచ్ఎం

కడెం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దాసరి రమేశ్ ఇటీవలే యూబిట్ కాయిన్ కేసులో అరెస్ట్ అయ్యాడు. దీంతో ఏకోపాధ్యాయ పాఠశా లకు రెగ్యులర్ టీచర్, లేదా విద్యావలంటీర్‌ను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు గురు వారం నిరసన తెలిపారు. కాంప్లెక్స్ హెచ్ఎం ఎం .శ్రీనివాస్‌రెడ్డి పాఠశాల వద్దకు వెళ్లి తల్లిదండ్రుల తో మాట్లాడారు. తాత్కాలికంగా జెడ్పీ స్కూల్ టీచ ర్‌ను నియమించామని, త్వరలోనే వీవీని నియ మిస్తామని తెలిపారు. దీంతో తల్లిదండ్రులు నిరసన విరమించారు. ఇందులో అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ నవిత పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుకుందాం
- డీఆర్డీవో విజయలక్ష్మి


మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

కడెం: ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. మండల కేం ద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురు వారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నా రు. మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడా రు. స్వచ్ఛత హీ సేవలో ప్రజలను భాగ స్వాములను చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, ఎంపీవో కవిరాజు, ఏపీవో జయదేవ్, ఏపీఎం రాజారాం, ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవాలో భాగస్వాములు కావాలి
సారంగపూర్: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో అం దరూ భాగస్వాములు కావాలని జెడ్పీ సీఈవో గోవింద్ అన్నారు. మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో గురువారం నిర్వహించిన కార్యక్రమా నికి హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీలో పనిచేసే సఫాయి కార్మికులకు గ్లౌజ్‌లు, శానిటైజర్లు పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. అపరిశుభ్రత, పారిశుద్ధ్య లోపంపై సిబ్బందిని మం దలించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మజీ సర్పంచ్ యశోద, ఎం పీడీవో లక్ష్మీకాంత్‌రావు, ఏపీవో లక్ష్మారెడ్డి, గ్రామస్తు లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గాయపడిన వృద్ధుడు మృతి


అలిశెట్టి విఠల్ (ఫైల్)

ముథోల్:బాసర మండలం కిర్గుల్ గ్రామానికి చెందిన అలిశెట్టి విఠల్ (61) చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడని ఎస్సై సాయికిరణ్ తెలిపారు. విఠల్ బుధవారం తానూరు మండలం నంద్గాం గ్రామానికి బంధువుల అంత్యక్రియల కోసం వెళ్లాడు. ద్విచక్రవాహనంపై తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ముథోల్ మండలం జళశంకర్ మూలమలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో విఠల్‌కు తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భైంసా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. విఠల్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

డివైడర్‌కు ఢీకొని రిటైర్డ్ కార్మికుడి మృతి


లక్ష్మారెడ్డి (ఫైల్)

నస్పూర్: పట్టణ పరిధిలోని కలెక్టరేట్ చౌరస్తా సమీపంలో జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది. సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్ ఎస్సై సుగుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీలో నివాసం ఉండే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు పారెడ్డి లక్ష్మారెడ్డి(67) లారీ ట్రాన్స్‌పోర్ట్ సంఘంలో సభ్యుడిగా ఉన్నాడు. సంఘం పని నిమిత్తం మధ్యాహ్నం పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో కలెక్టరేట్ చౌరస్తా సమీపంలో జాతీయ రహదారి డివైడర్‌ను ఢీకొట్టాడు. తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయనకు భార్య, కూతురు ఉన్నారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాముకాటుకు రైల్వే కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని గోదావరి రైల్వే బ్రిడ్జి వద్ద కాంట్రాక్ట్ కార్మికుడు ఆకారపు సత్యనారాయణ పటేల్ పాముకాటుకు గురై మృతిచెందాడు. జీఆర్‌పీ ఎస్సై మహేందర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్యనారాయణ కొంత కాలంగా రైల్వేబ్రిడ్జి వద్ద కోల్‌కతాకు చెందిన కాంట్రాక్టర్ షెడ్డుకు తాత్కాలిక వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి విధి నిర్వహణలో ఉండగా పాము కాటేసింది. విధుల్లో ఉన్న మరో ఉద్యోగి అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం ఉదయం సత్యనారాయణ పటేల్(55) చనిపోయాడు. ఆయనకు భార్య భారతి, కూతురు సుస్మిత ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళనకుయత్నించారు. కాంట్రాక్టర్ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో భద్రపర్చారు. కేసు నమోదు చేసినట్లు జీఆర్‌పీ ఎస్సై తెలిపారు.

ఈసారైనా కష్టాలు తప్పేనా?

- అక్టోబర్ 3 నుంచి నవరాత్రి ఉత్సవాలు
- సమస్యలపై పూర్తిస్థాయి దృష్టి పెట్టాలి


నిర్మాణాలు పూర్తికాక నిలిచిన నీరు


బాసరలోని క్యూలైన్‌లు

భైంసా/బాసర: బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ ఉత్సవాల్లో దసరా నవరాత్రులు ప్రధానమైనవి. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు దేశ నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మూలనక్షత్రం రోజు లక్షల్లోనే భక్తులు ఇక్కడికి తరలివస్తారు. కానీ ఏటా ఉత్సవాల్లో చేపట్టే పనులన్నీ మొక్కుబడిగా ఉండడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడంలేదు. ప్రధానంగా తాగునీరు కూడా దొరకడంలేదు. ఆలయానికి కోట్ల రూపాయల ఆదాయం ఉన్నా భక్తులకు వసతులు కల్పించడంలో మాత్రం అధికారులు దృష్టి సారించడంలేదు.

మరో వారం రోజుల్లోనే...

వచ్చేనెల 3 నుంచి దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు ఆలయ అధికారులు ఉత్సవాల నిర్వహణపై ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదు. ప్రసాదం తయారీ కేంద్రం నుంచి ప్రత్యేక క్యూలైన్‌లు మాత్రం నిర్మిస్తున్నారు.

ఏళ్లు గడుస్తున్నా...

బాసర ఆలయ గర్భగుడికి ఎదురుగా ఏళ్ల క్రితమే స్వాగతతోరణం నిర్మించారు. తోరణానికి ముందు ఆలయానికి వెళ్లే మార్గంలో క్యూలైన్‌లు నిర్మించేందుకు పది అడుగులమేర గోతులు తవ్వి పనులు చేపట్టకుండానే వదిలేశారు. వర్షం కురిసినప్పుడల్లా అందులో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయి. పైగా ఈ ప్రదేశం క్యూలైన్‌ను ఆనుకుని ఉంది. ఇక్కడ నిలిచే నీటి నుంచి వచ్చే దోమలు భక్తులను ఇబ్బందులు పెట్టే ప్రమాదం ఉంది. ఈ ప్రదేశాన్ని అప్పటివరకు మూసివేయడమో... నిర్మాణాలు పూర్తి చేయడమో చేయాల్సి ఉంది.

దీక్షాపరుల కోసం...

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాసరలో అమ్మవారి దీక్షాపరుల సంఖ్య పెరుగుతుంది. ఏటా దీక్షాపరులంతా తొమ్మిది రోజులపాటు ఆలయంలోనే ఉండి సేవలు అందిస్తారు. సాయంత్రం, సంధ్యాకాలంలో స్నానాలు చేసి తెల్లని వస్త్రాలు ధరించి దీక్షలు పూర్తి చేస్తారు. ఎంతో మంది పాదయాత్రగా బాసరకు వస్తారు. దీక్షాపరులు, పాదయాత్రగా వచ్చే భక్తుల కోసం బాసర ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

- నవరాత్రి ఉత్సవాల్లో బాసర ఆలయంలో అక్షరశ్రీకార పూజలు జరిపే మండపాల సంఖ్య పెంచాలి.

ఇలా చేస్తే మేలు..

- భక్తుల రద్దీకి అనుగుణంగా వైదిక సిబ్బందిని పెంచి త్వరితగతిన అక్షరాభ్యాసాలు జరిగేలా చూడాలి.
- క్యూలైన్‌లో ఆలయం తరఫున భక్తులకు తాగునీరు, పాలు, బిస్కెట్లు అందేలా చర్యలు తీసుకోవాలి.
- ప్రధాన కూడళ్లలో విద్యుత్‌లైట్లు బిగించాలి.
- ఆలయానికి దూరంగా పార్కింగ్ సౌకర్యం కల్పిస్తుండడంతో అక్కడి నుంచి వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు నడిచి వచ్చేందుకు ఇబ్బంది పడుతున్నారు. పార్కింగ్ స్థలం నుంచి ఆలయం వరకు బస్సులు ఏర్పాటు చేయాలి. ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు నిజామాబాద్, భైంసా నుంచి ప్రత్యేక బస్సులు నడపాలి.
- వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేయాలి.
- భక్తులు వెళ్లే క్యూలైన్‌లలో అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేలా మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలి.
- ఆలయ ప్రాంగణం, ప్రధాన ద్వారం, క్యూలైన్‌లు గోదావరి ఘాట్ వద్ద తాగునీరందించాలి. గంటల తరబడి క్యూలో నిరీక్షించే భక్తులకు ఉప్మా, పులిహోర, అరటిపండ్లు అందించాలి.
- రైల్వేస్టేషన్, గోదావరి ఘాట్, అమ్మవారి ఆలయం వద్ద ఉచిత బస్సు తొమ్మిది రోజుల పాటు నిరంతరాయంగా నడిచేలా చర్యలు తీసుకోవాలి.
- అన్నదానసత్రంతో పాటు మరికొన్ని చోట్ల అన్నదానం ఏర్పాట్లు చేయాలి. ప్రసాదాలు, టికెట్ల కౌంటర్లను పెంచాలి. ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

జైనూర్ ఘటనకు రాజకీయరంగు పూయవద్దు

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్‌రూరల్: జైనూర్ ఘటనకు రాజకీయ రంగు పూయవద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో శాంతి వాతావరణం నెలకొల్పేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇరువర్గాలతో చర్చించారన్నారు. హైదరాబాద్‌లో ఘటన వివరాలను సీఎం, గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. సానుకూలంగా స్పందించిన సీఎం..హైదరాబాద్‌లో వారం రోజుల్లో ఆదివాసీలతో సమావేశమవుతామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు.

జైనూర్ ఘటనలో 22 మందికి బెయిల్

ఆసిఫాబాద్: జైనూర్ మండలంలో జరిగిన ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులు పలువురిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే. గురువారం 22 మందికి ఆసిఫాబాద్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 4న జరిగిన హింసాత్మక సంఘటనల్లో జైనూర్ మండల కేంద్రంలోని పలు దుకాణాలు దగ్ధమయ్యాయి. ఈ క్రమంలో సుమారు 60 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులుగా 26 మందిని కరీంనగర్ జైలుకు తరలించారు. నిందితుల్లో 22 మందికి కోర్టు బెయిల్ మంజూరు చేయగా.. వారు జైలు నుంచి విడుదలయ్యారని న్యాయవాది సతీశ్‌బాబు తెలిపారు.

లాభాలపై తప్పుడు ప్రచారం

- ఆధారాలతో సహా చర్చకు సిద్ధం
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వీ.సీతారామయ్య



మాట్లాడుతున్న సీతారామయ్య

శ్రీరాంపూర్: కంపెనీ సాధించిన లాభాలు, కార్మికులకు చెల్లించే వాటాపై కొందరు కార్మిక సంఘాల నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వీ.సీతారామయ్య అన్నారు. గురువారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. లాభాలు ఎలా లెక్కించారు, అందులో వాటా ఏ మొత్తం నుంచి ఇచ్చారో వివరించారు. 2009-10 నుంచి సంస్థకు వచ్చిన లాభాలు, పెట్టుబడుల వివరాలు, వాటా శాతం వివరాలను వివరించారు. ప్రతీసారి మొత్తం లాభాల నుంచి కొంత సంస్థ విస్తరణ, పెట్టుబడులకు కేటాయించిన తర్వాత లాభాలను చూపి అందులో నుంచి వాటా చెల్లిస్తుంటారని తెలిపారు. దీనిపై తాము ఏ చర్చకైనా సిద్ధమే అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరి కే.వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, నాయకులు గండి సతీష్, మారేపల్లి బాపు, నవీన్‌రెడ్డి, అఫ్రోజ్‌ఖాన్, సురేష్, సదానందం, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

వాగులో కొట్టుకుపోయిన ఎడ్ల బండి

- రెండు ఎడ్లు, లేగదూడ మృతి


ఎద్దును పరిశీలిస్తున్న పశువైద్యాధికారి శ్రీకర్

సారంగపూర్: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం తాంద్ర(జి) గ్రామ సమీపంలోని తుమ్మల వాగులో బుధవారం సాయంత్రం ఎడ్లబండి కొట్టుకుపోయింది. గ్రామానికి చెందిన రైతు జాదవ్ అరవింద్ బుధవారం ఉదయం వ్యవసాయ పనులకు వాగు అవతల ఉన్న చేను వద్దకు ఎడ్ల బండిలో వెళ్లాడు. పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వస్తున్న క్రమంలో భారీ వర్షం కురిసింది. దీంతో తుమ్మల వాగులో ప్రవాహం పెరిగింది. ప్రవాహాన్ని అంచనా వేయకుండా రైతు అరవింద్ వాగులో నుంచి ఎడ్ల బండిని పోనిచ్చారు. అయితే వరద ఉధృతికి ఎద్దులు, లేగదూడత సహా కొట్టుకుపోయింది. ప్రమాదం గమనించిన రైతు చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడ్డాడు. వరద ఉధృతికి ఎద్దులు, లేగదూడ నీట మునిగి ఊపిరాడక మృతిచెందాయి. గురువారం ఉదయం వాటి కళేబరాలు లభ్యమయ్యాయి. బాధిత రైతులు మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఎలుగుబంటి దాడిలో ఒకరికి గాయాలు


క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న ఎఫ్ఆర్‌వో

ఖానాపూర్: మండలంలోని అడవి సారంగాపూర్ పంచాయతీ పరిధిలో జిల్లేడుకుంట అటవీప్రాంతంలో ఓ వ్యక్తిపై ఎలుగుబంటి దాడిచేసింది. గ్రామానికి చెందిన రైతు తొడసం సోనేరావు తన ఆవు తప్పిపోవడంతో దానిని వెతికేందుకు గ్రామానికి చెందిన భీంరావు, అమృత్‌రావుతో కలిసి అటవీ ప్రాంతానికి వెళ్లాడు. ఈ క్రమంలో పిల్లతో ఉన్న ఎలుగుబంటి సోనేరావుపై దాడి చేయడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న రైతులు కేకలు వేయడంతో ఎలుగుబంటి వెళ్లిపోయింది. వెంటనే బాధితుడిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం నిర్మల్‌కు రెఫర్ చేశారు. ఎఫ్ఆర్‌వో కిరణ్ ఆస్పత్రికి చేరుకుని కుటుంబీకులను పరామర్శించారు. అటవీశాఖ తరఫున మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షతగాత్రుడికి ప్రాణాపాయం తప్పిందని, కుటుంబీకులు ఆందోళన చెందొద్దని పేర్కొన్నారు.

పగిలిన భగీరథ పైప్


భారీగా బయటకు వస్తున్న నీరు


బైక్‌ను బయటకు తీస్తున్న స్థానికులు

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామంలో గురువారం మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ పగిలింది. దీంతో భారీగా నీరు వృథాగా పోయింది. దేవాపూర్ నుంచి సుంకిడి గ్రామ సమీపంలో సంప్‌లోకి ఈ పైప్‌లైన్ ద్వారా నీరు సరఫరా అవుతోంది. పొన్నారిలో పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడి నీరు చేరడంతో గుంత ఏర్పడింది. ఈ పక్కనే రెండు బైక్‌లు నిలిపి ఉంచగా, భారీగా నీరు చేరి మునిగింది. ఒక బైక్‌ను బయటకు తీయగా, మరో బైక్ గంటకు పైగా నీటిలో ఉండిపోయింది. నీటిప్రవాహం తగ్గాక ఆశన్నకు చెందిన బైక్‌ను స్థానికులు తాళ్ల సాయంతో బయటకు తీశారు. కాగా, పక్కన హోటల్‌లోకి భగీరథ నీరు వెళ్లడంతో సామగ్రితోపాటు రిఫ్రిజిరేటర్ పూర్తిగా చెడిపోయింది. దీని విలువ రూ.50 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

'కడెం' గేటు ఎత్తివేత

కడెం: కడెం ప్రాజెక్టుకు గురువారం రాత్రి 5,080 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో ప్రాజెక్ట్ అధికారులు ఒక వరద గేటు ఎత్తి 4,179 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 700 అడుగులు కాగా, ప్రస్తుతం 700 అడుగులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

పాముకాటుకు ఎద్దు మృతి

నార్నూర్(గాదిగూడ): గాదిగూడ మండలం కొలామ గ్రామంలో పాముకాటుకు ఎద్దు మృతి చెందింది. గురువారం ఉదయం రైతు మండాడి చిత్రు తన ఎద్దులను పొలం వద్ద ఓ చెట్టుకు కట్టేశాడు. మధ్యాహ్నం వచ్చి చూడగా ఒక ఎద్దు చనిపోయి

విద్యార్థులు హాజరయ్యేలా చూడాలి

లోకేశ్వరం: విద్యార్థులు కళాశాల తరగతులకు హాజరయ్యేలా చూడాలని డీఐఈవో పరశురాం నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. హాజరు శాతం పెంచాలన్నారు. పాఠ్య ప్రణాళి ప్రకారం విద్యాబోధన చేయాలని సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ గౌతం, అధ్యాపకులు వినోద్, విఠల్, చిన్నయ్య, మహేందర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హరీశ్ ఉన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం


ఆహ్వానపత్రిక అందిస్తున్న ఆలయ ఈవో

భైంసాటౌన్:బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించే శారదీయ శరన్నవరాత్రోత్సవాలకు రావాలని వ్యవస్థాపక వంశీయులు శరత్‌పాఠక్, ఈవో విజయరామారావు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బి.నారాయణ్‌రావు పటేల్‌ను కోరారు. ఈ మేరకు పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అక్టోబర్ 3 నుంచి 12 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కండక్టర్‌పై దాడి

భీమారం: కండక్టర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు భీమారం ఎస్సై బి.రాములు తెలిపారు. సిరొంచకు వెళ్లిన ఆర్టీసీ బస్సు బుధవారం రాత్రి మంచిర్యాల డిపోకు వెళ్తుండగా వేమనపల్లికి చెందిన సిడం మహేష్ చెన్నూర్‌లో ఎక్కాడని తెలిపారు. మద్యంమత్తులో తోటి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేయడాన్ని గమనించిన కండక్టర్ జి.భాస్కర్ అతడిని వారించే ప్రయత్నం చేయగా భీమారం సమీపంలో రాగానే దాడి చేశాడని తెలిపారు. కండక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రేమపేరిట మోసం.. గర్భం దాల్చిన యువతి

తలమడుగు: ప్రేమించి పెళ్లి చేసుకుంటానని యువకుడు యువతిని మోసం చేసి గర్భవతి చేయగా ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. మండలంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన 24 ఏళ్ల యువతిని ఓ గ్రామానికి చెందిన 27 ఏళ్ల యువకుడు గత రెండేళ్లుగా ప్రేమిస్తున్నాడు. పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి గర్భవతిని చేశాడు. ఆమె గర్భందాల్చి రిమ్స్‌లో మగబిడ్డకు జన్మనిచ్చింది. తీరా పెళ్లి విషయమై అడుగగా నిరాకరించడంతో యువతి గురువారం తలమడుగు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజమ్మ తెలిపారు.

వివాహితపై లైంగికదాడి

కుభీర్: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహితపై గురువారం మధ్యాహ్నం జాదవ్ సాహెబ్‌రావ్ లైంగికదాడి చేసినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. వివాహిత ఇంట్లో ఒంటరిగా ఉండడాన్ని గమనించిన సాహెబ్‌రావు లోపలికి చొరబడి లైంగికదాడి చేశాడు. బాధితురాలు స్పృహ కోల్పోగానే పారిపోయాడు. కాసేపటి తర్వాత బాధితురాలి మరదలు వచ్చి చూడగా ఇల్లంతా చిందరవందరగా ఉంది. బాధితురాలిని లేపగా జరిగిన విషయం చెప్పింది. తర్వాత భర్తకు ఫోన్‌చేసి జరిగిన విషయం తెలిపింది. దీంతో భర్త ఇంటికి వచ్చి పోలీస్‌స్టేషన్‌కు జాదవ్ సాహెబ్‌రావుపై ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని బాధితురాలిని భైంసా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

'ప్రభుత్వం బకాయిలు చెల్లించాలి'


గనిపై మాట్లాడుతున్న మంద నర్సింహారావు

శ్రీరాంపూర్: సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న రూ.30 వేల కోట్లు వెంటనే చెల్లించాలని సీఐటీయూ కేంద్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఆర్కే 7 గనిపై గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. పెట్టుబడుల పేరుతో లాభాల్లో కోత విధించడం కంటే బకాయిలను వసూలు చేస్తే పెట్టుబడులకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఏఐటీయూసీని గెలిపిస్తే అన్యాయమే చేస్తున్నారని, లాభాల వాటాపై వారి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ జిల్లా కార్యదర్శి సంకె రవి, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి అంబాల శ్రీనివాస్, అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఆర్జీ 2 ఏరియా కార్యదర్శి ప్రవీణ్, నాయకులు నరహరి, వెంగళ శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నవీన్, అనిల్, భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువుకున్న బడిలోనే..ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు


బాధ్యతలు స్వీకరిస్తున్న సంగీత

బోథ్: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుకున్న కౌఠ(బి) గ్రామానికి చెందిన జి.సంగీత.. ఆ బడిలో గురువారం ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించింది. ఇదివరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన స్వర్ణలత బదిలీపై మెదక్ జిల్లాకు వెళ్లారు. కాగజ్‌నగర్‌లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించిన సంగీత బదిలీపై గత జూలైలో టీజీటీ గణిత ఉపాధ్యాయురాలిగా ఇక్కడకు వచ్చారు. కాగా, ఆమెకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగిస్తూ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి ఉత్తర్వులు జారీ చేశారు. తాను ఐదు నుంచి పదో తరగతి చదివిన బడిలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. లెక్చరర్ రవికుమార్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ లత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, సూపరింటెండెంట్ అర్చన, సీనియర్ అసిస్టెంట్ చరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న ఎనిమిది మంది అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రవికుమార్

నెన్నెల: నెన్నెల శివారులోని చెరువు సమీపంలో గంజాయి సేవిస్తున్న ఎనిమిది మంది యువకులను గురువారం అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. రూరల్ సీఐ అఫ్జలొద్దీన్, నెన్నెల ఎస్సై ప్రసాద్‌తో కలిసి బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. కొందరు యువకులు చెరువు వద్ద గంజాయి సేవిస్తున్నారని అందిన సమాచారం మేరకు నెన్నెల ఎస్సై వెళ్లగా పారిపోయేందుకు ప్రయత్నించారని చెప్పారు. తాళ్ల గురిజాలకు చెందిన మహ్మద్ ముస్తాఫా గంజాయిని విక్రయించేందుకు రాగా అతడి వద్ద రూ.3,750 విలువైన 169 గ్రాముల గంజాయి లభించిందని తెలిపారు. వారి నుంచి గంజాయి ప్యాకెట్‌తోపాటు నాలుగు బైక్‌లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ముస్తాఫాతోపాటు నెన్నెల మండలం గన్‌పూర్‌కు చెందిన పోతరాజుల ఆకాష్, కన్నెపల్లి మండలం చర్లపల్లికి చెందిన శనిగారపు వినోద్, బెల్లంపల్లి మండలం దుగినేపల్లికి చెందిన జాడి సుందర్, చల్లూరి రమాకాంత్, నెన్నెలకు చెందిన దుర్గం స్వామి, పిట్ట శేఖర్, గుండ్లసోమారానికి చెందిన రత్నం దేవేందర్‌లపై కేసు నమోదు చేశామని తెలిపారు. బెల్లంపల్లికి చెందిన జమీల్ పరారీలో ఉన్నాడని వివరించారు.

దాడి కేసులో ఐదుగురు అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ ప్రకాశ్

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్డులో మేర సంజీవ్‌పై ఈ నెల 23న జరిగిన దాడి కేసులో పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ గురువారం తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. గడప రాకేష్, మేర సంజీవ్ రెండు వర్గాలుగా ఏర్పడి ఉనికిని చాటుకునేందుకు దాడులు చేసుకుంటున్నారు. గతంలో రాకేష్ వర్గం సంజీవ్‌పై దాడి చేసింది. దీంతో సంజీవ్ అనుచరులతో కలిసి ఈ ఏడాది జూన్ 2న రాకేష్‌పై దాడి చేసి గాయపర్చారు. రాకేష్ వర్గం సంజీవ్ హత్యకు గద్దెరాగడి సమీపంలోని తిమ్మాపూర్‌కు చెందిన పులగం నగేష్ ఇంట్లో పథకం వేసుకున్నారు. మందమర్రి మండలం ఎర్రగుంటపల్లికి చెందిన పోచంపల్లి సంపత్, విశాల్ అనుచరులు 11మందితో కలిసి ఈ నెల 23న సంజీవ్‌పై దాడి చేశారు. దీంతో సంజీవ్‌తోపాటు తోటమాలి అబ్దుల్ అఫ్రోజ్, వాచ్‌మెన్ దోమల శంకరయ్య గాయపడ్డారు. ప్రతిగా వీరు చేసిన దాడిలో రుద్రతేజ్, జ్ఞానేశ్వర్‌లకు గాయాలయ్యాయి. ఈ కేసులో 19మంది హస్తం ఉన్నట్లు తేలిందని, స్థానిక జాఫర్‌నగర్‌కు చెందిన కుంట శ్రీధర్, ఎస్‌కే అబ్దుల్ రసూల్, తిలక్‌నగర్‌కు చెందిన ఎండీ.అన్వర్, జుమ్మాడ పున్నం, తిమ్మాపూర్‌కు చెందిన పులగం నాగేష్‌లను అరెస్టు చేసినట్లు ఏసీపీ వివరించారు. మరో 14మంది పరారీలో ఉన్నారని తెలిపారు. సమావేశంలో సీఐ బన్సీలాల్, ఎస్సై సనత్‌కుమార్ పాల్గొన్నారు.

వాగులో పడి వ్యక్తి మృతి

భీమిని: మండల కేంద్రానికి చెందిన కల్యాణం మల్లేష్(45) గురువారం మృతిచెందాడు. కటింగ్ కోసం మామిడిపల్లికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మద్యం సేవించి ఉండడంతో ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందినట్లు అనుమానిస్తున్నారు. మృతుడి భార్య కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మృతుడికి భార్య కమల, కూతురు స్వాతి, కుమారుడు రాకేష్ ఉన్నారు.